# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన-2 (రివైజ్డ్) తేది. 16-10-2014**

పెరగుతున్న డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేయడానికి తెలంగాణ ప్రభుత్వం బహిరంగమార్కెట్లో విద్యుత్ కొనుగోలు చేస్తున్నది. ఈ సారి వర్షాలు కూడా పెద్దగా కురవకపోవడంతో బోర్లపై ఆధారపడి వ్యవసాయదారులు ఎక్కువగా పంటసాగు చేస్తున్నారు. దీంతో విద్యుత్ కు బాగా డిమాండ్ ఏర్పడింది. గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యుత్ డిమాండ్ ఒక్కో రోజు 180 మిలియన్ యూనిట్ల వరకు చేరుకుంటున్నది. గత పదిహేను రోజుల సగటు విద్యుత్ డిమాండ్ 164 మిలియన్ యూనిట్లు. ఈ డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం పవర్ ఎక్చేంజ్ ద్వారా దొరికినంత మేరకు, ఎంత ఎక్కువ రేటు పెట్టయినా సరే కొనుగోలు చేస్తున్నది. గరిష్టంగా ఎనిమిదన్నర రూపాయలు పెట్టి కొనుగోలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. సగటున రోజుకు 164 మిలియన్ యూనిట్ల విద్యుత్ డిమాండ్ ఉంటే, దాదాపు 141 మిలియన్ యూనిట్ల వరకు సరఫరా చేయగలుగుతున్నది. నిజానికి జెన్ కో, సంప్రదాయేతర ఇంధన వనరులు, పిపిఎలు, కేంద్ర వాటా ద్వారా 120 మిలియన్ యూనిట్ల విద్యుత్ మాత్రమే అందుబాటులో ఉంది. ప్రస్తుతం సింహాద్రి నుంచి రావాల్సిన 800 మెగావాట్ల విద్యుత్ కూడా రావడం లేదు. ఫలితంగా విద్యుత్ కొరత మరింత ఎక్కువయింది. అయినా సరే, తెలంగాణ ప్రభుత్వం సగటున 141 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను ప్రతీ రోజు సరఫరా చేస్తున్నది. ఇది ఒక రికార్డు. పరిశ్రమలకు, వ్యాపార అవసరాలకు, గృహాలకు విద్యుత్ కోతలు విధించి వ్యవసాయానికి కరెంటు ఇస్తున్నది. గతంలో కన్నా ఎక్కువ విద్యుత్ సరఫరా చేసినప్పటికీ, డిమాండ్ గతంలో కన్నా చాలా ఎక్కువగా ఉండడంతో కొరత అనివార్యమవుతున్నది. అక్టోబర్ 16న 2.157 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను పవర్ ఎక్చేంజ్ లో రూ.6.36 ధర పెట్టి కొనుగోలు చేసింది. ఇప్పటి వరకు బహిరంగ మార్కెట్లో 132.4392 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను యూనిట్ కు సగటున రూ.8.03 ఖర్చు పెట్టి కొనుగోలు చేసింది.

అక్టోబర్ 17 కోసం 2.93 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను పవర్ ఎక్చేంజ్ లో రూ.6.84 ధర పెట్టి కొనుగోలు చేసింది. ఇప్పటి వరకు బహిరంగ మార్కెట్లో 135.77 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను యూనిట్ కు సగటున రూ.7.94 ఖర్చు పెట్టి కొనుగోలు చేసింది.

---

సిపిఆర్ఓ టు సిఎం